
# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

30 మార్చి ,2025 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

## రేపే సీఎం చేతుల మీదుగా

# సన్న బియ్యం పంపిణీ



**కోదాడ, నవభూమి:-** ఉగాది పర్వదినం నుండి పేదోడి ఇంట ప్రతి రోజు పండుగే అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో ఆదివారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లపై శనివారం కోదాడలోని నివాసంలో కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% హుజూర్‌నగర్ నుండి రాష్ట్ర ప్రజలకి సన్నబియ్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గడిచిన 15 నెలల్లో కోదాడ నియోజకవర్గంలో రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, యంగ్ ఇండియా పాఠశాలలు లాంటివి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల గురించి అలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని, బీపీఎల్ కుటుంబ సభ్యుల కోసం ఆకుపచ్చ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, పీసీసీ డెలిగేట్ మెంబర్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు ఎన్టీఆర్

# సముచిత స్థానం

**కోదాడ, నవభూమి:-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత దివంగత ఎన్టీఆర్ దేనని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు, మైనార్టీలకు ఎన్టీఆర్ పార్టీలో పెద్దపీట వేశారని, తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయని, పేద ప్రజల దేవుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్, రాష్ట్ర మాజీ కార్యదర్శి భయ్యా నారాయణ, కోడె వాసు,,గుల్లపల్లి సురేశ్, దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.,



## సూర్యాపేటకు మళ్లీ నీటి కష్టాలు

# వస్తాయనుకోలేదు

**చివ్వెంల, నవభూమి:-** నాడు నీళ్ల కోసం పోరాటం మొదలైంది సూర్యాపేటలోనేనని పేటకు మళ్లీ నీటి కష్టాలు వస్తాయనుకోలేదని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, ప్రముఖ రచయిత జూలూరు గౌరీ శంకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని మొగ్గయ్యగూడెంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. రైతుల కష్టాలు చూస్తుంటే కన్నీలోస్తున్నాయన్నారు. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కన్నీళ్లు పెట్టింది చూసి నమ్మలేకపోయామని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తే సూర్యాపేట రైతుల ఆవేదన అర్థమైతుందన్నారు. స్వరాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ నాయకుల ఇంటి ముందు చావు డప్పు కొట్టినోళ్లం ఇవాళ రైతుల కోసం మళ్లీ ఉద్యమాలు చేయడానికి వెనుకాడమని తెలిపారు. ఊర్లు మళ్లీ వలసలు పోయే పరిస్థితి రైతులవి ప్రభుత్వంపై విమర్శలు కాదని వాళ్ల ఆవేదన అన్నారు. నీళ్లకు కూడా రాజకీయాలుంటాయా అని ఆయన ప్రశ్నించారు. చేతికొచ్చిన పంట ఎండితే పశువుల మేతకు అమ్ముకుంటున్నామని బాధపడుతున్నారని, ట్రాక్టర్లలో కూలీలను తీసుకురావాల్సిన పరిస్థితి పోయి గొర్రెలు, మేకలను తీసుకొచ్చి మేపుకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఊర్లు వలసలు పోయే పరిస్థితి మళ్లీ రావడం బాధాకరం అన్నారు. రాజుగా బతకాల్సిన రైతులు దినసరి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా రైతంగాన్ని ఆదుకునేందుకు జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి నీళ్లిచ్చి ఆదుకోవాలని కోరారు. ఎట్లున్న తెలంగాణ ఎట్లా మారింది సీనియర్ సంపాదకుడు టంకశాల అశోక్ మాట్లాడుతూ.. సూర్యాపేట రైతుల ఆవేదన కలచివేసిందన్నారు. పొట్టదశలో పంటలు ఎండిపోతున్నాయని ఒకసారి నీళ్లు వదిలితే పంటలు చేతికొస్తాయన్నారు. రైతుల నోట అబద్దాలు రావు.. వాళ్ల ఆవేదన కనబడుతుంది. పంట నష్ట పరిహారం పోయిన ఏడాదే ఇంకా రాలేని.. ఈసారైనా ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నట్లు తెలిపారు. ఎట్లున్న తెలంగాణ ఎట్లా మారిందని ప్రజలంతా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. రైతులను గోసపెట్టిన ఏ ప్రభుత్వం ముందుకు సాగలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి రైతుల కష్టాలు తెలుసుకుని ఒక్క తడికన్నా నీళ్లివ్వాలని కోరారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, హైకోర్టు న్యాయవాది ఉపేందర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు, జిల్లా నాయకులు వాసు, నగేశ్, రైతులు వీరభద్రయ్య, నారాయణరెడ్డి, లక్ష్మీ, వాల్య, వినయ్, బాలు పాల్గొన్నారు.





# వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### పాఠశాల రూపు రేఖలు మార్చిన వి స్టాఫ్ కన్సల్టింగ్

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి








**కోదాడ మార్చి 29 (నవభూమి ప్రతినిధి)** వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం వి సాఫ్ట్ కన్సల్టింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు వీరమాచనేని వసుంధర ఫౌండేషన్ ద్వారా బాలాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలన్న తలంపుతో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ చూపించి పది లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్ టాయిలెట్స్, స్కూల్ యూనిఫామ్, షూస్, మౌలిక వసతులు కల్పించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఈ పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పనకు మరింత ఆర్థిక సహకారం కల్పించుటకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సభ్యులు వీసా కన్సల్టింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ వీరమాచినేని పూర్ణ భాస్కర్ ,రాధిక, గోపాలకృష్ణ, సురేష్ మాధవి, బాలాజీ నగర్ కాంగ్రెస్ నాయకులు సైదా నాయక్, స్వామి నాయక్, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో ఘనంగా ఉగాది సంబరాలు

### ఉగాది సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఉగాది సంబరాల ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలకు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై తమ తరగతి గదులను మామిడి తోరణాలతో అలంకరించుకున్నారు అనంతరం విద్యార్థులంతా కలిసి ఉగాది పచ్చడను చేసి. భక్షాలను చేసి దేవుడుకి సమర్పించిన అనంతరం.తమ తోటి విద్యార్థులందరికీ పంచారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు క్రమశిక్షణ అలవడుతుందనిఆయన అన్నారు. విశ్వ వసు నామ సంవత్సర శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు.అనంతరం విద్యార్థులు సాంప్రదాయాలు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్ స్వాతి, తదితరులు ఉన్నారు.

# ఉద్యమ కెరటం భగత్ సింగ్

◆ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు జనార్దన్, కుమార్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 29** పరాయి పాలన లో ఉన్న దేశ స్వతంత్రమే తన లక్ష్యంగా స్వతంత్ర ఉద్యమ కెరటంగా ఉద్భవించి 23 ఏళ్లకే ఊరికి వేలాడిన ఉద్యమ కెరటం భగత్ సింగ్ అనీ న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్ ,జనార్ధన్, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బెజుడి కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలో బుధవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి సభలో సందర్భంగా పురపాలక కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వర్ధంతి సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతిశీల యువజన సంఘం వక్తలు హాజరై. ఏర్పాట్లు చేసిన సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజమైన స్వతంత్రం అంటే తెల్లదొరలు పోయి నల్లధరలు వచ్చినంత మాత్రము కాదని ప్రజలందరికీ నిజమైన స్వేచ్ఛ సమానత్వం వచ్చిన రోజే స్వతంత్రమని వారు అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో ఆదివాసుల అత్యాకాండ ఆపరేషన్ కదా వెంటనే ఆపాలని మతం పేరుతో ప్రజలను విభజించి దేశంలో హింస వాతావరణం సృష్టిస్తున్న డామినేట్ విధానాన్ని బిజెపి వెంటనే మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దక్షిణ భారత దేశం బిజెపి నియోజకవర్గాల కేటాయింపులు అన్యాయం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా కాలం దాటి వేస్తూ తన పదం గడుపుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చే హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రగతిశీల యువజన సంఘం పోరాటం చేయడానికి ముందుంటుందని వారన్నారు.భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రజావ్యతిరేక పాలనపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పగడాల శివకుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీ ణ్, పోచంపల్లి పట్టణ నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ కోశాధికారం వెంకటేష్ ,జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, శిఖరం కుమారస్వామి శ్రీనివాస్, కొండ బీరయ్య ,నాగరాజు, బాలరాజు, ఉదయ్ ,తలారి వెంకటేష్ నర్సింగరావు సతీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లాలో పెండింగ్

# ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి

◆ లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి ◆ ఆరు గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేయాలి

◆ ఎల్ఆర్ఎస్ సాఫీగా చేస్తూ, ఆస్తి పన్ను చెల్లింపు గడువు పెంచాలి ◆ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి:-** ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టిపెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్ఎల్బిసి, ఎస్ఆర్ఎస్పి, డిండి ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక నిలిచిపోయాయని వెంటనే దీనిపై సమీక్ష సమావేశం నిర్వహించి నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఎత్తిపోతల పథకాలను ప్రాజెక్టు అంతర్భాగంలోకి తీసుకొని ప్రభుత్వ నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. దీని విషయంలో కాలయాపన చేయకూడదన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ ధాన్యం మార్కెట్లోకి వస్తుందని ధాన్యానికి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం కారణంగా రైతులు తమ పండించిన పంటకు మద్దతు ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ నిషేధిత భూములు, గ్రీన్ జోన్ అనే నిబంధనలు లేకుండా చేయాలని, నెల గడువు పెంచాలని ఆయన కోరారు. ఆస్తి పన్ను చెల్లింపు గడువు మరో నెలరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. గడువు మార్చి చివరి రోజుల్లో ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వడం వల్ల ఎక్కువ మంది గృహ వాణిజ్య వినియోదారులు పన్నులు చెల్లించలేకపోయారని, అదేవిధంగా ఎల్ఆర్ఎస్ విషయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని వాటిని తొలగించి ఫీజు రాయితీ 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అడవిదేవులపల్లి సత్రశాల వద్ద కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే వ్యవసాయం పారిశ్రామికరాగం అభివృద్ధి చెందడంతో పాటు రెండు రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజలకు దూరం తగ్గుతుందని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు అదేవిధంగా డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై ముఖ్యమంత్రి దృష్టి సారించి సమీక్ష పెట్టి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు , ఏం.రవినాయక్, పాదురీ శశిధర్రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, లక్ష్మీనారాయణ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ముత్తినేని అనసూర్యమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

### తూముల భుజంగరావు.జె, సత్యనారయణ



**పెన్‌పహాడ్ ప్రతినిధి మర్చి 29 (నవభూమి)** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు స్వాతంత్ర సమరయోధురాలు ముత్తినేని అనసూర్యమ్మ (84) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె భర్త 2000 సంవత్సరంలో అనారోగ్యంతో మరణించాడు. ఈమేకు



ముగ్గురు కుమారులు ముత్తినేని మట్టయ్య. సూర్యాపేట మాజీ మార్కెట్ డైరెక్టర్ ముత్తినేనిశ్రీనివాస్.. ముత్తినేని భాస్కర్... ఇద్దరు కుమార్తెలు సుజాత వనజాత.లు ఉన్నారు. అనసూయమ్మ మృతదేహంపై. సూర్యాపేట మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు. సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ. మాజీ లిఫ్ట్ చైర్మన్ ధనియాకుల సత్యనారాయణ. మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు. సూర్యాపేట బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి బొలిశెట్టి మధు. ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు. ముత్తినేని శ్రీనివాస్. ధనియాకుల శ్రీనివాస్. లు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం స్థానిక జుమ మసీదులో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా. రెవెన్యూ అధికారులతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దృష్టిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం విందును ఆరగించారు ఈ సందర్భంగా భారత లవ కుమార్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ తో పాటు సయ్యద్ ఎజాస్ ,సయ్యద్ అన్వర్, సయ్యద్ అబ్బాస్, అన్వర్, గురు మియా,యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్, చింటూ, జయసూర్య ,తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ఆవిర్భావ దినోత్సవం

### ◆ రోగులకు పండ్లు పంపిణీ

**మిర్యాలగూడ నవభూమి మార్చి 28:-** తెలుగుదేశం పార్టీనీ కీ.శేలు విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శనివారం మిర్యాలగూడలో పార్టీ జెండాను జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురు సాగర్ రోడ్డుపై ఎన్టిఆర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు అభిమానులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు.క్యాంపు ఏరియా ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు, గర్భిణీ, బాలింతల కు పండ్ల పంపిణి చేశారు.ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం పిడిత ప్రజల కోసం భూస్వాములు, పెత్తనం దార్ల నుండి తెలుగు జాతికి అండగా పార్టీనీ పెట్టారున్నారు. ఎన్నో అభివృద్ధి పథకాలతో ప్రజల విశ్వాసం చూసిన పార్టీ అన్నారు. రాబోయే కాలంలో పార్టీ తెలంగాణలో బలమైన పార్టీగా ఉంటుందన్నారు పట్టణ పార్టీ కన్వినర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నసీరొద్దీన్ బాబా, మండల పార్టీ కన్వినర్ చిలకల వెంకన్న రాష్ట్ర టిఎన్టీయుసి నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంతరాములు రాష్ట్ర టిఎన్టియుసి నాయకులు మచ్చా సైదులు సాంకేతిక విభాగం పార్లమెంట్ నాయకులు రావిరాల నాగేందర్, టిఎన్టియుసి జిల్లా నాయకులు రూపావత్ రమేష్ నాయక్, గర్దాస్ ప్రభాకర్ పోట్ల శంకర్రావు, బొల్లెద్దు నవీన్, సజ్జల వెంకటరెడ్డి పార్లమెంట్ బీసీ నాయకులు చవల వెంజటేశ్వర్లు టీఎన్టీయుసీ నాయకులు పొనుగోటి వెంకటేశ్వర్రావు కనకయ్య లింగ నాయక్ సీనియర్ నాయకులు మేరెడ్డి మాధవరెడ్డి, కస్తూరి సత్యనారాయణ, గంధం సత్యనారాయణ, దాసోజు కాంతచారి తెలుగు యువత నాయకులు ఇండ్ల గణేష్, అభిమానులు పాల్గొన్నారు





# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి

**ఆలేరు నవభూమి:-** ఎల్ఆర్ఎస్ గడువును ప్రభుత్వం పొడిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పురి శంకరయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించి ప్రజలకు వెసులుబాటు కల్పించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్‌ను తీసుకొస్తే ఆనాడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజల సొమ్మును ఎల్ఆర్ఎస్ పేరు మీద లూటీ చేస్తున్నారని ఆరోపించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం ఆశ చూపి ప్రజల ముక్కు పిండి ఎల్ఆర్ఎస్ వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి షాదీఖానా సమీపంలో ముస్లిం మైనార్టీ కమిటీ హాల్ కోసం శంకుస్థాపన చేస్తే పనులు ప్రారంభించకుండా, అదే స్థానంలో పాత శిలాఫలకం తీసి కొత్త శిలాఫలకం ఏర్పాటు చేసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం శంకుస్థాపన చేయడం సమంజసమేనా అని ప్రశ్నించారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి హయాంలో రూ.18 కోట్ల ప్రత్యేక నిధులు ఆలేరు అభివృద్ధి కోసం తీసుకొస్తే ఆనాడు ఎలక్షన్ కోడ్ వల్ల నిధులు ఆగిపోయినట్లు చెప్పారు. వర్క్ ప్రొసీడింగ్ జరిగి కాంట్రాక్టర్ కు పనులు అప్పగించకుండా కాలయాపన చేస్తూ ఆలేరు అభివృద్ధి నిరోధకులుగా అయిలయ్య మారారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అరాచకాలను, మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఆలేరులో తాగునీరు లేక, మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలకు తాగునీరు అందించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ జల్లి నరసింహులు, ఎగ్గిడి సిద్దులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంజీయూ అభివృద్ధికి అన్ని విధాలా చేయూత

**నల్లగొండ నవభూమి:-** నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేయూతనివ్వనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం మహాత్మాగాంధీ యూనివర్సిటీని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ చాంబర్‌లో యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ మిర్యాల రమేశ్‌కుమార్, సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, యూనివర్సిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డా.దోమల రమేశ్, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ హరీశ్ కుమార్‌తో పాటు వివిధ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి యూనివర్సిటీలో నూతనంగా ప్రవేశపెట్టే కోర్సులు, వాటి వివరాలు, వాటికి కావాల్సిన నిధులు, సిబ్బంది ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్ర డీపీఆర్ సిద్ధం చేసి ఇస్తే ప్రభుత్వంతో చర్చించి అనుమతులు ఇప్పించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేద్దామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే యూనివర్సిటీలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ తో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.అన్ని అంశాలపై సంపూర్ణమైన నివేదికలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, యూనివర్సిటీ 3వివిధ విభాగాల అధికారులు, పాల్గొన్నారు.



# రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలి



**కోదాడ మార్చి 29(నవభూమి ప్రతినిధి)** సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఎర్రవరం పి ఎస్ సి ఎస్ అధ్యక్షుడు నలజాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నీ పి ఎస్ ఎస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత సంవత్సరం ఆదాయ, వ్యయాలు, 2025 26 బడ్జెట్ చర్చించారు. ఈ సందర్భంగా పిఎస్ఎస్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో సంఘం లాభాల బాటలో పయనించేందుకు ప్రతి సభ్యుడు కృషి చేశారని అన్నారు. రానున్న కాలంలో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. పిఏసిఎస్ బ్యాంకులో ఉన్న లాకర్ ను సభ్యులు వినియోగించుకోవాలని, గోల్డ్ రుణాలను నిర్ణీత సమయంలో చెల్లించాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి మౌలాలి, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

**కోదాడ మార్చి 29(నవభూమి ప్రతినిధి)** హుజూర్నగర్ నియోజకవర్గంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సన్నబియ్యం ప్రారంభించడానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, అమర్నాయినీ వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం, నల్లజాల శ్రీనివాస్ రావు, బానోతు అంబేద్కర్, శేషు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పన్నులు చెల్లించే వారికి పండగ రోజుల్లో ప్రత్యేక కౌంటర్లు

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 29:-** మిర్యాలగూడ పట్టణ ప్రజల సౌకర్యార్థం 90శాతం వడ్డీ రాయితీ గడువు ఈ నెల 31తో ముగియనున్నందున ఆస్తి పన్నులు, నల్లా బిల్లుల చెల్లింపుకు సంబంధించి ఈ నెల 30న ఉగాది పండగ 31న రంజాన్ పండుగ సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ విలేఖరులకు తెలిపారు. పట్టణ ప్రజలు కౌంటర్ లో ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించవలసినదిగా కోరారు.ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# బిఆర్ఎస్ మైనారిటీలకు తోఫా, సంక్షేమం, మంత్రినిచ్చింది

## కాంగ్రెస్ గుండు సున్నా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 29:-** కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీలకు రంజాన్ తోఫా ఇచ్చి విందు నిర్వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. శనివారం సాయంత్రం స్థానిక అరాఫత్ (చిన్న) మస్జిద్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆఖరి నిమిషంలో విందు ఇచ్చి తోఫా ఇవ్వలేదని విమర్శించారు. అదేవిధంగా తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో రూ. 4కోట్ల రూపాయలు ఈద్గా, ఖబరస్థాన్ లకు కేటాయించానని, ముస్లిం లందరూ వస్తే ఎమ్మెల్యేని అడుగుదామన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ మైనారిటీలకు మంత్రి పదవి ఇచ్చిందని కాంగ్రెస్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ మైనారిటీల సంక్షేమానికి పాటుపడిందని పాటు పడుతుందని, గంగా జమున ఆచారాన్ని కొనసాగిస్తుందని, రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎ.అమరేందర్ రెడ్డి, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు, ముస్లిం నాయకులు మోహసిన్ అలీ, ఇలియాస్, షోయబ్ పాల్గొన్నారు.











# గుండెపంగు రమేశ్‌కు జాతీయ సేవా పురస్కారం



**కోదాడ, నవభూమి:-** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గుండెపంగు రమేశ్‌కు జాతీయ పురస్కారం లభించింది. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయన ఈ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో శనివారం మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సినీ హాస్యనటుడు బాబు మోహన్ చేతుల మీదుగా రమేశ్ బంగారు నంది ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా 50 సార్లు రక్తదానం చేయడంతో పాటు 6 వేల యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించి అవసరమైన రోగులకు అందజేసినట్లు తెలిపారు. దీంతో పాటు మొక్కలు నాటడం, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులు, తదితర సేవా కార్యక్రమాలకు అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు.

# అయిటిపాముల లిఫ్ట్‌ను పూర్తి చేయాలి : పెంజర్ల సైదులు



**కట్టంగూర్, నవభూమి:-** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు అన్నారు. శనివారం కట్టంగూర్ లోని అమరవీరుల స్మారక భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మండల అభివృద్ధికై సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుంచి 14 వరకు పాదయాత్ర నిర్వహించనట్టు తెలిపారు.మండలంలో నాలుగు రోజుల పాటు 130 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అయిటిపాముల లిఫ్ట్‌ను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్ర చారి, కట్ట బక్కయ్య, జాల రమేశ్, ఊట్కూరు సుజాత, శీను, జాల ఆంజనేయులు, చిలుకూరు సైదులు, రవీందర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# బొల్లెపల్లి కాల్వకు కొనసాగుతున్న భూ సర్వే

**బీబీనగర్, నవభూమి:-** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామం నుండి భువనగిరి మండలం బొల్లెపల్లి చెరువు వరకు 18 కిలోమీటర్ల కాల్వ నిర్మాణానికి భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని చిన్నారవులపల్లి, భట్టుగూడెం, రామునిగుండ్లతండాలో సర్వే పనులను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ మాట్లాడుతూ.. కాల్వ నిర్మాణానికి భూసేకరణ చేపట్టిన అధికారులు 56 ఎకరాల భూమిని గుర్తించి రైతులకు 2008 సంవత్సరంలో నోటీసులు అందజేశారని, రైతులకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించలేదని పనులు కూడా నామమాత్రంగా చేపట్టారన్నారు.కాల్వ ద్వారా నీరు చెరువుల్లోకి సరిగ్గా చేరకపోవడంతో కాల్వ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని తెలిపారు. మాదారం గ్రామాల్లో భూ సేకరణ చేపట్టి రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలన్నారు. అలాగే కాల్వ నిర్మాణం ద్వారా రైతులకు రెండు పంటలకు నీళ్లు అందేలా చూడాలన్నారు.

## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర



**గుండాల, నవభూమి:-** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపన్నుతోందని ప్రభు త్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జై సంవిధాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆలేరులోని మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇనచార్జి సంధ్యారెడ్డి, నాయకులు వెంకటేశ్వర రాజు, ఎజాజ్, నాయకులు గంధమల్ల అశోక్, నరేందర్ రెడ్డి, శమంతారెడ్డి, చింతలఫణి సునీతారెడ్డి, ఎగ్గిడి యాదగిరి, విజయ్‌కుమార్, వెంకటస్వామి, ఎం.శ్రీకాంత, శ్రీనివాసరెడ్డి, సతీష్, కాసుల భాస్కర్, అనిత పాల్గొన్నారు. బడుగు బలహీన పేద వర్గాలకు భారత రాజ్యాంగం ఎన్నో హక్కులను కల్పించిందని, పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అణగదొక్కాలని చూస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న దేవాదుల కాల్వ పనులు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేదని త్వరలో దేవాదుల కాల్వ పనులు పూర్తి చేసి రానున్న రోజుల్లో మండలానికి సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇనచార్జి సంధ్యారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, వేణు, పీఏసీఎస్ చైర్మన భిక్షం పాల్గొన్నారు.

## మోడల్ కాలనీ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

**హుజూర్‌నగర్, నవభూమి:-** మోడల్ కాలనీ ఇళ్లను వెంటనే పూర్తిచేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో మోడల్‌కాలనీని, ఆదివారం నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి సభకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్నందున పట్టణంలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో సభను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఇంతకన్నా గొప్ప సంక్షేమ పథకం లేదన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన ఈ పథకాన్ని హుజూర్‌నగర్‌లో ప్రారంభించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి తీరుతుందన్నారు. దేశంలో ఈ పథకం ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. కొత్త రేషన్‌కార్డుదారులకు కూడా సన్నబియ్యం అందిస్తామన్నారు. మోడల్ కాలనీ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉగాది రోజున పేదలకు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోనే మోడల్‌కాలనీ అతిపెద్దదన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నర్సింహా, ఏఎస్పీ మేకా నాగేశ్వర్‌రావు, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సీఐ చరమందరాజు పాల్గొన్నారు.



### పేదలకు గుడ్‌న్యూస్.. సన్నబియ్యం పంపిణీపై

# ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**సూర్యాపేట నవభూమి:-** సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఇవాళ(శనివారం) మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఖమ్మం: ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన సీతారామ ప్రాజెక్ట్ రైతాంగానికి సాగునీరు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు రాజీవ్ కెనాల్‌కు అడగ్గానే నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.భద్రాద్రి రామాలయం విస్తరణ పనులకు రూ.34 కోట్లు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మైన్స్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశామని గుర్తుచేశారు. రెండు, మూడు రోజుల్లో యూనివర్సిటీ జీవో వస్తుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపామని అన్నారు. ఉగాది పర్వదినాన వేంసూరు మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### నిమిషాల్లో..చిత్రం చిత్తరువాయెగా..నిమిషాల్లో..

# చిత్రం చిత్తరువాయెగా!



**నల్లగొండ నవభూమి:-**నల్లగొండ జిల్లా కేంద్రంలోని రవీందర్‌నగర్ కాలనీలో ఓ వేప చెట్టు కింద కూర్చున్న ఈ యువకుడి పేరు పోచయ్య. ఈయన పెన్సిల్ స్కెచ కళాకారుడు. జగిత్యాల జిల్లాకు చెందిన ఆ కళాకారుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ తన కళానైపుణ్యంతో పెన్సిల్ స్కెచ ద్వారా బొమ్మలు గీస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాల్లోని అన్నిజిల్లాల్లో పర్యటిస్తూ బొమ్మలు గీస్తుంటారు. మహిళలు, పురుషులు, చిన్నారుల ఫొటోలను తన సెల్‌లో చూసుకుంటూ పేపర్‌పై పెన్సిల్‌తో వేగంగా గీస్తుంటాడు. అచ్చుగుద్దినట్లు బొమ్మ గీయడం పోచయ్య ప్రత్యేకత. ఏదో ఒక చెట్టు కింద చల్లటి ప్రదేశం, ప్రశాంతమైన వాతావరణాన్ని చూసుకొని దారిన పోయేవారిని తన బొమ్మల ద్వారా ఆకట్టుకుంటూ ప్రతి రోజూ ఓ 10 బొమ్మలను గీస్తూ ఉపాధి పొందుతున్నాడు.పెన్సిల్ స్కెట డ్రాయింగ్ పోచయ్య ప్రస్తుతం నల్లగొండ పట్టణంలో పర్యటిస్తూ పెన్సిల్ స్కెచ డ్రాయింగ్ వేస్తున్నాడు. అతడి పెన్సిల్ స్కెచ విధానాన్ని చాలామంది పరిశీలిస్తూ ఆసక్తితో తమ చిత్రాలు గీయించుకుంటున్నారు. ఫొటోను చూసుకుంటూ బొమ్మలు గీయడంతో పాటు మనిషి ఎదురుగా ఉంటే ఆ వ్యక్తిని చూస్తూ బొమ్మలు గీయడం పోచయ్య ప్రత్యేకత. తనకు వచ్చిన ఈ విద్యతో అనేక ప్రాంతాలను పర్యటిస్తూ జీవనోపాధిని పొందుతున్నాడు. తనకు వచ్చిన కళానైపుణ్యాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్న ధరలో అందిస్తూ అబ్బురపరుస్తున్నాడు. 2011 నుంచి ఇలా వివిధ పట్టణాల్లో పర్యటిస్తూ ఎవెన్నో బొమ్మలను గీసి ప్రజల మన్ననలను పొందుతున్నాడు.20 నిమిషాల్లోనే అద్భుతంగా..చిత్రాన్ని బట్టి 15 నుంచి 20 నిమిషాల్లో పోచయ్య అద్భుతంగా పెన్సిల్‌తో వేసి ప్రదర్శిస్తున్నాడు. ఇద్దరు చిన్నారులతో పాటు ఓ పాప చిత్రంతో కూడిన పెన్సిల్ స్కెచ అంటూ బోర్డును ఏర్పాటు చేసుకున్నాడు. ఆ దారిన వచ్చిపోయే వాళ్లు ఆ చిత్రాలను చూసి పోచయ్యను సంప్రదిస్తున్నారు. 20 నిమిషాల్లో గీసిన ఇద్దరు చిన్నారుల చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రజల నుంచి ఆదరణ బాగా ఉంది నేను గీస్తున్న బొమ్మలతో జీవనోపాధి బాగానే ఉంది. నాకు తెలిసిన కళను వ్యక్తీకరిస్తూ ముందుకు సాగుతున్నా. రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ ప్రజల బొమ్మలను గీస్తూ వారిని సంతోష పెడుతున్నా. ఎంతో మంది నా బొమ్మలకు ఆకర్షితులయ్యారు. పెన్సిల్ స్కెచతో అందమైన బొమ్మలను గీస్తూ ఆకట్టుకుంటున్నా. ఈ డ్రాయింగ్ ద్వారా నాకు ఉపాధి కలగడమే కాకుండా ఎంతో మందికి ఇష్టమైన పెన్సిల్ డ్రాయింగ్ బొమ్మలను అందిస్తున్నా. నేను గీచిన బొమ్మలను ఫ్రేమ్ చేయించుకుంటే అనేక సంవత్సరాలు మన కళ్ల ఎదురుగానే ఉంటుంది.

# కొనుగోలే బంగారమాయే..

**రామగిరి నవభూమి:-**తెలుగు ప్రజలకు బంగారమంటే ఎనలేని మోజు. కొంతమంది బంగారు ఆభరణాలను అందం, హోదా కోసం ధరిస్తుంటే మరికొందరు ఆర్థిక రక్షణగా ఉంటుందని కొనుగోలు చేసి దాచుకుంటున్నారు. ఇలాంటి కారణాల వల్లే బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ప్రధానంగా ఆడపిల్లల వివాహాలు చేస్తే మొట్టమొదటిగా బంగారానికే ప్రాధాన్యమిస్తుంటారు. గతంలో ఉన్నతవర్గాలు 20 నుంచి 50 తులాల వరకు కొనుగోలు చేస్తుండగా, మధ్యతరగతి వర్గాలు కనీసం 5 తులల వరకు కొనుగోలు చేసేవారు. ఇక పేద కుటుంబాల వారు వారి కుమార్తెల వివాహాలు జరిపితే కనీసం తులం బంగారమైన కొనుగోలు చేసేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వివాహ సమయాల్లో 500 గ్రాములు కొనుగోలు చేసే ఉన్నతవర్గాల వారు ఇప్పుడు 100గ్రాములు కొనుగోలుతో సర్దుకునే పరిస్థితి. వీరికి పెద్దగా ఇబ్బంది కాకున్నప్పటికీ మధ్య, పేద తరగతుల వారు ఇబ్బందులు ఎదుర్కొకతప్పదు. కనీసం తులం బంగారం కొనాలన్నా రూ.లక్ష వరకు వెచ్చించాల్సిన పస్తుండటంతో కొనుగోలు అందని ద్రాక్షగా మారుతోంది.తగ్గిన విక్రయాలు నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, చిట్యాల, నార్కట్‌పల్లి, మునుగోడు, కొండమల్లేపల్లి, సంస్థాననారాయణపురం వంటి పట్టణాల్లో జ్యూయలరీ దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి రోజూ 15 నుంచి 20 కిలోల వరకు బంగారం విక్రయాలు సాగుతుంటాయి. వివాహ శుభముహూర్తాల్లో అయితే విక్రయాలు రెట్టింపుస్థాయిలోనే జరుగుతుంటాయి. అయితే వివాహ శుమాడు నుంచి నాలుగు కిలోలు మాత్రమే విక్రయాలు జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.